


మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 70 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శుక్రవారం 07-08-2026 |
|---|---|---|---|---|---|



విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

వి. లింగమూర్తి
ఎడిటర్ . కర్నూలు జిల్లా
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
సెల్...9000367833
సెల్...8074937223


## శ్రీకాళహస్తి వ్యాసాశ్రమం వివాదం..

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..!!

శ్రీకాళహస్తిలోని వ్యాసాశ్రమం వివాదం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా రంగంలోకి దిగారు.

- ఆగస్టు 27వ తేదీన జరగాల్సిన శతాబ్ది ఉత్సవాలను వాయిదా
- ఆశ్రమంలో జరుగుతున్న అన్ని అక్రమాలను ముఖ్యమంత్రికి వివరించాం
- సీఎం చంద్రబాబు వ్యాసాశ్రమం గురించి చాలా బాగా స్పందించారు
- సీఎం చొరవతో వ్యాసాశ్రమానికి పూర్వ వైభవం వస్తుందని స్పష్టం
- ఈ ఆశ్రమంలో అవకతవకలకు కారణమైన దుర్మార్గులపై కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు




**తిరుపతి :** శ్రీకాళహస్తిలోని వ్యాసాశ్రమం వివాదం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా రంగంలోకి దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న మలయాళ స్వామి పూర్వ విద్యార్థుల మనోభావాలను పరిగణనలోకి తీసుకున్నారు. బీజేపీ శ్రీకాళహస్తి ఇన్‌చార్జ్ కోలా ఆనంద్ ఫిర్యాదు ఆధారంగా తక్షణం విచారణ చేసి పూర్వ వైభవానికి చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఈరోజు (గురువారం) కలెక్టరేట్‌లో పూర్వ విద్యార్థులు, పీఠాధిపతులతో సమావేశం నిర్వహించారు. సీఎం చొరవకు మలయాళ స్వామి పూర్వ విద్యార్థులు, రాష్ట్రంలోని వివిధ పీఠాల స్వాములు హర్షం వ్యక్తం చేశారు.

**శతాబ్ది ఉత్సవాలు వాయిదా..** ఆగస్టు 27వ తేదీన జరగాల్సిన శతాబ్ది ఉత్సవాలను వాయిదా వేసినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ ఆశ్రమం ఎండోమెంట్ పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. 20c పరిధిలోకి వచ్చే ఈ ఆశ్రమ ఆస్తుల అక్రమ విక్రయాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మలయాళ స్వామి వీలునామాలోని కీలక అంశాలను అమల్లోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ ఆశ్రమంలో జరగాల్సిన రోజు వారి కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి ట్రస్టును పునర్ నియమిస్తామని వెల్లడించారు. అమర్‌నాథ్ రెడ్డి అనే వ్యక్తి వల్ల ఆశ్రమానికి చెడ్డ పేరు వస్తే ఆయనను వెంటనే బయటకు పంపిస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. ఏర్పేడు ఆశ్రమంలో బంగ్లా కట్టుకుని అరాచకాలు చేస్తున్న అమర్‌నాథ్ రెడ్డిపై చర్యలు తీసుకుంటామని సుధీర్ రెడ్డి వెల్లడించారు. ఈ ఆశ్రమంలో జరుగుతున్న అక్రమాలపై దేవదాయ శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకుపోయామని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

**ఈ ఆశ్రమం అక్రమాలపై చర్యలు: ఎస్పీ సుబ్బరాయుడు**

మలయాళ స్వామి తిరుణామా ప్రకారం పూర్వ విద్యార్థులతో ఏర్పడనున్న అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ఆశ్రమం నడిపించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు తన విలువైన సమయాన్ని ఈ ఆశ్రమం కోసం కేటాయించటం చాలా గొప్ప విషయమని బీజేపీ శ్రీకాళహస్తి ఇన్‌చార్జి కోలా ఆనంద్ చెప్పారు. ఈ ఆశ్రమంలో జరుగుతున్న అన్ని అక్రమాలను ముఖ్యమంత్రికి వివరించామని అన్నారు. సీఎం చంద్రబాబు వ్యాసాశ్రమం గురించి చాలా బాగా స్పందించారని అన్నారు. సీఎం చొరవతో వ్యాసాశ్రమానికి పూర్వ వైభవం వస్తుందని స్పష్టం చేశారు. సీఎం ఆదేశాలతో ఈ ఆశ్రమంలో అవకతవకలకు కారణమైన దుర్మార్గులపై కఠిన చర్యలు ఉంటాయనే నమ్మకం అందరిలో కలిగిందని కోలా ఆనంద్ పేర్కొన్నారు.



## ప్రధాని మోదీకి

# నెతన్యాహు ఫోన్

**పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది**

**రెండు దేశాల పరస్పర ప్రయోజనాల కోసం వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం**

**హూతీల దాడిలో 30 మంది సైనికుల మృతి...**

**యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారులు మరోసారి దాడులకు పాల్పడ్డారు**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు.. భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో (PM Modi) ఫోన్‌లో సంభాషించారు. ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధించిన పురోగతిని ఇరువురు నేతలు సమీక్షించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. రెండు దేశాల పరస్పర ప్రయోజనాల కోసం వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై ప్రధానంగా చర్చించినట్లు తెలిపింది. వీటితోపాటు పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిస్థితులపైనా ఇద్దరు అధినేతలు మాట్లాడుకున్నట్లు సమాచారం.

**హూతీల దాడిలో 30 మంది సైనికుల మృతి...** యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారులు మరోసారి

..2వ పేజీలో




## UPI చెల్లింపులపై ఛార్జీలు..

# బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది**

**కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశం ఉంటుంది**

UPI లావాదేవీలపై ఛార్జీలు విధించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. డిజిటల్ చెల్లింపు సేవలపై రుసుములు వసూలు చేసే అధికారం బ్యాంకులకు కల్పించింది.

2

## అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే

# న్యాయం జరగాలి

**: సీఎం చంద్రబాబు**



**అమరావతి:** అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో పలు కీలక అంశాలపై ఆయన చర్చించారు. అగ్రిగోల్డ్

## పలు కీలక నిర్ణయాలకు ఏపీ...

# క్యాబినెట్ ఆమోదం

**ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చలు**

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ
- పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్
- మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం
- మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన
- యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది
- 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది



**అమరావతి:** పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి.. మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ-2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ

## నన్ను ఎవరూ...

# ఆపలేరు..!!

**: రాహుల్ గాంధీ**

- విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుంది
- 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు
- విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుంది
- విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారు...
- వారి సమస్యలను వినకుండా వారిపై కేసులు పెడుతున్నారు
- యువత గొంతును అణచివేయడమే ప్రభుత్వ విధానం
- ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, నిరసన చేస్తే కేసులు
- విద్యార్థుల గొంతుకు ప్రభుత్వం భయపడుతోంది
- ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటా..



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడంపై రాహుల్ గాంధీ స్పందించారు. తనను ఎవరూ అడ్డుకోలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు. ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది.

**నన్ను ఎవరూ ఆపలేరు: రాహుల్**

'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల తగ్గింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని రాహుల్ తెలిపారు. వారి సమస్యలను వినకుండా వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. యువత గొంతును అణచివేయడమే

..2వ పేజీలో

# UPI చెల్లింపులపై ఛార్జీలు.. బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది

### కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశం ఉంటుంది

**UPI లావాదేవీలపై ఛార్జీలు విధించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. డిజిటల్ చెల్లింపు సేవలపై రుసుములు వసూలు చేసే అధికారం బ్యాంకులకు కల్పించింది.**

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (UPI) సహా కొన్ని డిజిటల్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశాన్ని కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007లో సవరణలు చేసే ఈ బిల్లు ద్వారా బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలకు కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై రుసుములు వసూలు చేసే అవకాశం కల్పించనున్నారు.

**బ్యాంకులకు ఛార్జీల అధికారం...** లోక్‌సభ ఆమోదించిన సవరణ బిల్లు ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (MDR) వసూలు చేయకుండా ఉన్న నిబంధనలో మార్పులు




చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

**చర్చ లేకుండానే బిల్లుకు ఆమోదం...** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, మౌలిక సదుపాయాల సంస్థలకు స్థిరమైన ఆదాయ మార్గాన్ని కల్పించడమే ఈ మార్పుల ఉద్దేశమని ప్రభుత్వం చెబుతోంది. వినియోగదారులు, చిన్న వ్యాపారులపై పెద్ద భారం పడకుండా చిన్న మొత్తంలో రుసుములు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఈ బిల్లును చర్చ లేకుండానే ఆమోదించారు. ప్రస్తుతం UPI వంటి డిజిటల్ చెల్లింపు విధానాలపై ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే ప్రతిపాదిత చట్ట సవరణలతో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశం ఉంటుంది.

# నన్ను ఎవరూ ఆపలేరు..!!

**(మొదటిపేజి తరువాయి)** ప్రభుత్వ విధానమని, ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, నిరసన చేస్తే కేసులు, మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి తాను ప్రయాగ్‌రాజ్‌కు రావాలని నిర్ణయించుకున్నప్పటి నుంచి తన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల గొంతుకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీకి నెతన్యాహు ఫోన్

**(మొదటిపేజి తరువాయి)** దాడులకు పాల్పడ్డారు. మారిబ్, హద్రామౌత్ ప్రాంతాల్లోని సైనిక శిబిరాలే లక్ష్యంగా డ్రోన్లు, రాకెట్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 30 మంది సైనికులు మృతి చెందగా, మరో 50 మంది గాయపడినట్లు యెమెన్ అధికారులు వెల్లడించారు.

# పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం

**(మొదటిపేజి తరువాయి)** ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్ల కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్అండ్‌టీకి అప్పగించేందుకు



అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష

# విజయవంతం..

**భారత్ మరో కీలక క్షిపణి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది.**



భారత్ మరో కీలక క్షిపణి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ పరీక్షా కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించినట్లు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం (ఆగస్టు 6) వెల్లడించింది. ఈ ప్రయోగాన్ని స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరీక్ష సందర్భంగా క్షిపణికి సంబంధించిన అన్ని ఆపరేషనల్, సాంకేతిక ప్రమాణాలను విజయవంతంగా అందుకున్నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అగ్ని శ్రేణి క్షిపణులు భారత వ్యూహాత్మక రక్షణ సామర్థ్యంలో కీలకమైనవి. అగ్ని-4 సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి.

# ప్రధాని విదేశీ పర్యటనలు..

### ఖర్చు చేసిన ఒక్కో రూపాయికి రూ.66 వేల పెట్టుబడులు..

**ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించిన వివరాలను తాజాగా విదేశాంగ శాఖ వెల్లడించింది. 2021 నుంచి 2025 డిసెంబర్ వరకు ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై మొత్తం రూ.482.92 కోట్లు ఖర్చు అయ్యాయి.**




ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించిన వివరాలను తాజాగా విదేశాంగ శాఖ వెల్లడించింది. 2021 నుంచి 2025 డిసెంబర్ వరకు ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై మొత్తం రూ.482.92 కోట్లు ఖర్చు అయ్యాయి. అదే సమయంలో భారత్‌కు 381.8 బిలియన్ అమెరికన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంటే భారతీయ కరెన్సీలో సుమారు రూ.31.69 లక్షల కోట్లు.. ప్రధాని విదేశీ పర్యటనలపై ఖర్చు చేసిన ఒక్కో రూపాయికి సుమారు రూ.66 వేలు విలువైన ఎఫ్‌డీఐలు భారత్‌కు వచ్చినట్లు ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు? ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? తదితర వివరాల గురించి రాజ్యసభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా సమాధానం ఇచ్చారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని 2021లో చేసిన మూడు విదేశీ పర్యటనలకు రూ.36.12 కోట్లు ఖర్చు కాగా, 2022లో ఏడు పర్యటనలకు రూ.55.83 కోట్లు ఖర్చయింది. ఇక, 2023లో ఆరు పర్యటనలకు రూ.93.63 కోట్లు, 2024లో 11 పర్యటనలకు రూ.109.51 కోట్లు, 2025లో 11 పర్యటనలకు రూ.187.83 కోట్లు ఖర్చయ్యాయి. ఇక, 2026లో ఇప్పటివరకు ఆరు పర్యటనలపై రూ.74.59 కోట్ల వ్యయం అయినట్టు తెలిపారు.

## రాయదుర్గం భూముల కేసులో

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**రాయదుర్గం భూముల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. TGIIC దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ముగిసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశించిన డ్రోన్ సర్వేపై సుప్రీంకోర్టు స్టే విధించింది.**



**ఢిల్లీ :** రాయదుర్గం భూముల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. టీజీఐఐసీ (TGIIC) దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ముగిసిందని తెలిపింది. ఈ క్రమంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించిన డ్రోన్ సర్వేపై సుప్రీంకోర్టు స్టే విధించింది. యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. తమ వాదనలు వినకుండానే సర్వే ఆదేశాలు ఇచ్చారని టీజీఐఐసీ వాదనలు వినిపించింది. అయితే, హైకోర్టులో ఇంప్లీడ్ అయ్యేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. ఆగస్టు 14వ తేదీ వరకు టీజీఐఐసీకి గడువు విధించింది. ఆ లోగా హైకోర్టులో సవరణ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. రాయదుర్గం సర్వే నంబర్ -83/2లోని 46 ఎకరాల భూమిని వేలం వేసే ప్రతిపాదన లేదని సుప్రీంకోర్టుకు టీజీఐఐసీ సీనియర్ న్యాయవాది తెలిపారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి: సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** బాధితుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకునేందుకు కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు యత్నిస్తున్నారని.. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడికక్కడ ఆస్తులను వేలం వేసి బాధితులకు త్వరగా న్యాయం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన 2047-వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలో స్వాతంత్ర్య వేడుకలను స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా వినియోగించుకుంటూ తాగునీటి ఎద్దడిని పూర్తిగా అధిగమించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

**17 నుంచి అసెంబ్లీ సమావేశాలు...** ఈనెల 17 నుంచి 20 మధ్య నాలుగురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు



నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజలను మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేయడం తప్ప మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్ఠంగా అమలు చేస్తామన్నారు. ఈ నెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి నల్లమల సాగర్‌కు నీరందిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ పనితీరు డిసెంబర్ లేదా జనవరిలో ప్రారంభమవుతుందని సీఎం వెల్లడించారు. గిరిజనులు తమ సంప్రదాయ నృత్యంతో గిన్నిస్ రికార్డు సృష్టించడం అభినందనీయమని చంద్రబాబు కొనియాడారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభ ఘట్టాన్ని ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకున్నారని, అక్కడ సముద్రం మీదుగా విమానాలు వచ్చి రన్ వేపై ల్యాండ్ అవడం ప్రయాణికులకు గొప్ప అనుభూతినిస్తుందని చెప్పారు.

# సంపాదకీయం

## తెలంగాణ రైతులకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్..

### అకౌంట్లో డబ్బులు జమ...

**జొన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి అకౌంట్లలో డబ్బులు జమ చేసింది. ఈ మేరకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దాదాపు 1.01 లక్షల మంది రైతులకు బదిలీ చేసినట్లు స్పష్టం చేశారు. తాజాగా అధికారులతో సమీక్షించారు.**

తెలంగాణలోని రైతులకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. జొన్న రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1.01 లక్షల మంది అకౌంట్లకు వీటిని




నేరుగా బదిలీ చేసింది. వీరికి దాదాపు రూ.994 కోట్లు అందించినట్లు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జొన్నలు విక్రయించిన రైతులకు డబ్బులను విడుదల చేసింది. మద్దతు ధరకే రైతుల నుంచి ప్రభుత్వం జొన్నలు సేరిస్తోంది. రైతు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని తెలిపిన ప్రభుత్వం.. దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. అయితే జొన్న రైతులకు అకౌంట్లో డబ్బులు పడటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఆధార్‌తో ఎరువుల కొనుగోలు ప్రక్రియ..** ఎరువుల విక్రయాలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫెర్టిలైజర్ ఫీల్డ్ స్టాఫ్ (ఎఫ్ఎఫ్ఎస్) వ్యవస్థను మరో 10 జిల్లాలకు విస్తరించనున్నట్లు ప్రకటించింది. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థను నేటి నుంచి మరో 10 జిల్లాల్లో అమలు చేయనున్నారు. ఈ వ్యవస్థ ద్వారా ఆధార్‌తో ఎరువులు కొనుగోలు చేస్తున్నామని, దీని వల్ల బ్లాక్ మార్కెటింగ్‌కు నిరోధించవచ్చని తెలిపింది. అంతేకాకుండా ఎరువుల స్టాక్ ఎంత ఉందనేది రియల్ టైమ్‌లో సమాచారం తెలుసుకోవచ్చు. ఇవాళ అధికారులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయిల్ ఫామ్ మొక్కలు వెంటనే రైతులకు అందించాలని ఆదేశించారు. ఇందుకోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇక డ్రిప్ ఏర్పాటుపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యువ ఆవిష్కర్తలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

**ఆయిల్ ఫామ్‌పై అవగాహన...** ఆయిల్ ఫామ్‌పై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రోత్సాహకాలు అందించనుంది. దీని ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తుమ్మల కోరారు. రాష్ట్రంలో ఎరువుల పంపిణీని వేగవంతంగా, పారదర్శకంగా చేపడుతున్నట్లు చెప్పారు. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ యాప్ సేవలను విస్తరించినట్లు తెలిపారు.

## చేనేతలకు సీఎం చంద్రబాబు శుభవార్త..

### చీరాలలో 'నేతన్న సేవలో' నిధుల విడుదల

**అమరావతి :** చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. 'నేతన్న సేవలో' పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు అందజేయనుంది. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో నిధులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేయనున్నారు. రూ.179 కోట్లతో 71,536 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. చీరాలలో సీఎం చంద్రబాబు రేపు (శుక్రవారం) పర్యటించనున్నారు. వేటపాలెం మండలం కొత్తపేటలో చేనేత దినోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నారు. నేతన్న సేవలో పథకం ద్వారా చేనేతల ఖాతాలకు రూ.5 వేలు నగదు బదిలీ చేయనున్నారు.



చీరాల మండలం జాండ్రపేటలో చేనేత మగ్గాలను పరిశీలించి లబ్ధిదారులతో ముఖాముఖిలో మాట్లాడనున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం 10:30 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా కొత్తపేట బయలుదేరనున్నారు. 10:50లకు కొత్తపేటకు సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. 11:05 నుంచి 12:35 వరకు ప్రజా వేదికలో పాల్గొంటారు. ప్రజా వేదిక సభలో 'నేతన్న సేవలో' పథకాన్ని ప్రారంభిస్తారు. చేనేతల ఖాతాలకు రూ.25 వేల చొప్పున నగదు బదిలీ చేస్తారు. 1:20లకు చీరాల మండలం జాండ్రపేటలో మగ్గాలను పరిశీలించి చేనేతలతో మాట్లాడుతారు. 2:30కి చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. 4.25కి కొత్తపేట నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు ఉండవల్లి బయలుదేరి వెళ్లనున్నారు.

## సముద్రంలో చిక్కుకున్న నిపుణులు.. తాళ్ళు తెగిపోవడంతో కలకలం..

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం సముద్రంలో కలకలం రేగింది. నలుగురు నిపుణులు సముద్రంలో చిక్కుకున్నారన్న సమాచారంతో పోలీసులు పరుగులు తీశారు. మెరైన్ పోలీసులు రంగంలోకి దిగారు. గజ ఈతగాళ్ళ సాయాన్ని తీసుకున్నారు. అతి కష్టం మీద సముద్రంలో చిక్కుకున్న వాళ్లను తీరానికి చేర్చారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇంతకీ ఆ నిపుణులు సముద్రంలో ఎందుకు వెళ్లారు..? అక్కడ ఏం జరిగింది..? అనకాపల్లి జిల్లా



అచ్చుతాపురం మండలం పూడిమడక తీరంలో సాయిల్ టెస్ట్ కోసం నిపుణుల బృందం వెళ్ళింది. వైజాగ్ పోర్ట్ నుంచి బుధవారం నాడు బయలుదేరి సముద్రంలో పరీక్షలు చేసుకుంటూ బార్జ్ వెళు న్నారు. అవసరమైన చోట ఆగి పరీక్షలు చేస్తున్నారు. బార్జ్ అంటే.. చదునైన అడుగు భాగం కలిగి ఉండే ఒక పెద్ద, దీర్ఘచతురస్రాకారపు పడవ లేదా నౌక. దీనికి స్వంతంగా ఇంజిన్ లేదా ప్రొపల్షన్ ఉండదు. దీనిని భారీ వస్తువులు, సరుకులను రవాణా చేయడానికి టగ్ బోట్‌ల సహాయంతో లాగుతారు. సాయిల్ టెస్ట్ కోసం భారీ యంత్రాలతో బార్జ్‌ను మూడు పడవల సాయంతో లాక్కుంటూ వెళ్తున్నారు. పూడిమడక తీరంలో పరీక్షలు చేసేందుకు సిద్ధమవుతున్న సమయంలో సముద్ర అలల తాకిడి పెరిగింది. దీంతో ఆ బార్జ్‌కు అనుసంధానమై ఉన్న బోట్ల తాళ్లు తెగిపోయాయి. బోట్లు, బార్జ్ వేరేయ్యాయి. అలల తాకిడి మరింత పెరగడంతో ఆ బోట్లు అక్కడ నిలవలేకపోయాయి. సముద్ర అలలపైనే బార్జ్ ఉండిపోయింది. అందులో నలుగురు నిపుణులు చిక్కుకున్నారు. పోలీసులు, మెరైన్ పోలీసులకు సమాచారం అందడంతో అందరూ అప్రమత్తమయ్యారు. నేవీ కోస్ట్ గార్డ్ అధికారులకు సమాచారం వెళ్ళింది. రాత్రికి రాత్రి ఆ ప్రాంతానికి పోలీసులు చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయాన్ని తీసుకున్నారు. సముద్రంలో చిక్కుకున్న నలుగురు సాయిల్ టెస్ట్ నిపుణులను మత్స్యకారులు సాయంతో పూడిమడక మెరైన్ పోలీసులు రక్షించారు. తంతడి సమీపంలో ఉన్న బార్కు కోసం జెట్టి నిర్మించడానికి అవసరమైన సాయిల్ టెస్ట్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. సముద్రంలో చిక్కుకున్న నలుగురు నిపుణులు సురక్షితంగా ఒడ్డుకు చేరడంతో అంతా ఊపిరి పిలుచుకున్నారు.

### ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్,
# అభ్యంతరాలు దాఖలు చేయవచ్చు
**: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**అనంతపురం** : SIR–2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తై ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో, జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత ఎఈఆర్‌ఓలు, ఈఆర్‌ఓలకు ఆగస్టు 30వ తేదీ వరకు క్లెయిమ్స్,



అభ్యంతరాలు దాఖలు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ. ఆనంద్ తెలిపారు. గురువారం ఈఆర్‌ఓలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, జెనరేట్ అయిన నోటీసులను వెంటనే పంపిణీ చేసి, పెండింగ్‌లో ఉన్న నోటీసుల జనరేషన్‌ను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే రెండు నుంచి మూడు రోజుల్లో నోటీసుల పంపిణీ పూర్తి చేసి, రోజుకు కనీసం లక్ష నోటీసులు పంపిణీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బీఎల్‌ఓల సహకారంతో ఫోన్ నంబర్లు, ఇతర వివరాల ఆధారంగా సమర్థవంతంగా నోటీసులు అందజేయాలని పేర్కొన్నారు. నోటీసుల పంపిణీ అనంతరం హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు వెంటనే ప్రారంభించి, కేసులను సమాంతరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియపై ప్రతి రోజు ఉదయం 9 గంటలకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొత్తం 3,83,391 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,64,640 నోటీసులు జనరేట్ అయ్యాయని, మరో 1,16,381 నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. తాడిపత్రి, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో ఎక్కువ నోటీసుల జనరేషన్ పెండింగ్‌లో ఉందని పేర్కొంటూ, వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటీసుల డెలివరీ అనంతరం బీఎల్‌ఓలు సంబంధిత ఫోటోలు, రికార్డులు సేకరించి అప్‌లోడ్ చేయాలని, డెలివరీ జరిగిన ఏడు రోజుల తర్వాత హియరింగ్ తేదీ నిర్ణయించి కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. మలోలతో పాటు ఈఆర్‌ఓలు పాల్గొన్నారు.

### అనంతపురంలో జాతీయ హార్టికల్చర్ సంస్థల ఏర్పాటుకు
## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన
# ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**న్యూఢిల్లీ** : అనంతపురం జిల్లాను దేశంలోనే ప్రముఖ ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జాతీయ స్థాయి హార్టికల్చర్ సంస్థలు, పరిశోధన కేంద్రాలు, మార్కెటింగ్ మౌలిక



సదుపాయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతిపత్రం సమర్పించారు. అనంతపురం జిల్లా ప్రస్తుతం "ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్"గా గుర్తింపు పొందిందని, జిల్లాలో 1,21,761 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు అవుతూ ఏటా 32.63 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని ఆయన వివరించారు. అరటి, దానిమ్మ, బత్తాయి, నారింజ, బొప్పాయి, జామ, సపోటా వంటి పండ్ల ఉత్పత్తిలో జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. వరుస కరువులతో వేరుశెనగ సాగు తగ్గినా రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లి ఆదాయాన్ని పెంచుకున్నారని తెలిపారు. జిల్లాలో 26 రకాల పండ్ల పంటలు, 29 రకాల కూరగాయలు, 8 రకాల సుగంధ ద్రవ్యాలు, 7 రకాల తోటల పంటలు, 10 రకాల పూల పంటలు, 5 రకాల ఔషధ మొక్కలు సాగు చేస్తున్నారని, అవకాడో, లీచీ, మకాడామియా, నాన్–చిల్లింగ్ ఆపిల్ వంటి విదేశీ పంటలను కూడా విజయవంతంగా పండిస్తున్నారని వెల్లడించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ కార్యక్రమం ద్వారా మరో 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు విస్తరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.40 వేల కోట్లు, కేంద్రం నుంచి రూ.60 వేల కోట్ల సహకారం ఆశిస్తున్న నేపథ్యంలో అనంతపురంలో జాతీయ ఉద్యానవన మండలి ప్రాంతీయ కార్యాలయం, జాతీయ హార్టికల్చర్ శిక్షణ కేంద్రం, ప్రాంతీయ సిట్రస్ పరిశోధన కేంద్రం, టెర్మినల్ మార్కెటింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు సంస్థల ఏర్పాటు ద్వారా అనంతపురంతో పాటు రాయలసీమ హార్టికల్చర్ రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని, రైతుల ఆదాయం, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు పెరిగి సుస్థిర వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు.

# ప్రజా సేవల నాణ్యతలో రాజీ లేదు
**: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి** : జిల్లాలోని అన్నా క్యాంటీన్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సేవలు, వీధి దీపాల నిర్వహణ తదితర ప్రజా సేవల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మునిసిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన



సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలోని అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రజల నుంచి 85 శాతానికి పైగా సానుకూల స్పందన రావడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మడకశిర, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్లలో 100 శాతం ఉత్తమ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అయితే పుట్టపర్తి, ఏనుములపల్లి ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సిబ్బంది ప్రవర్తన, నిర్ణీత సమయాలకు క్యాంటీన్లు తెరవడం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నాణ్యత సగటున 66.72 శాతంగా ఉందని తెలిపారు. ధర్మవరంలో 77.78 శాతం సానుకూల స్పందన లభిస్తున్నప్పటికీ, మడకశిర, పుట్టపర్తి, హిందూపురం ప్రాంతాల్లో నీటి నాణ్యత, సరఫరా సమయాలపై వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మునిసిపల్ ఇంజనీర్లకు ఆదేశించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణ ప్రక్రియపై జిల్లాలో 62 శాతం సానుకూల స్పందన ఉందని, హిందూపురం, పెనుకొండ ప్రాంతాల్లో పనితీరు మెరుగ్గా ఉన్నప్పటికీ అన్ని పట్టణాల్లో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగించడం, మురికికాల్వల పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాల నిర్వహణపై ప్రతికూల స్పందన ఎక్కువగా ఉందని పేర్కొన్న కలెక్టర్, వెలగని దీపాలను గుర్తించి 24 నుంచి 48 గంటల్లోపు కొత్త బల్బులు లేదా ఎల్‌ఈడీలు అమర్చి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## పరిశ్రమల అభివృద్ధి, రైతు సంక్షేమానికి..
# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
**: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**ఆమడగూరు** : వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి రావాల్సిన అనేక పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి సుమారు రూ.24 లక్షల కోట్ల పెట్టుబడు లను ఆకర్షించే దిశగా చర్యలు చేపట్టిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలంలోని జౌకలకొత్తపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గా నికి రూ.1.51 లక్షల కోట్ల విలువైన భారీ పరిశ్రమలు మంజూరయ్యాయని, వాటి ద్వారా వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. రైతు సంక్షేమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్న ఎమ్మెల్యే, రైతుల భూ హక్కులను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని చెప్పారు. రైతుల అభ్యున్నతికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతోందని వెల్లడించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే ముఖాముఖి నిర్వహించి, విద్యాభ్యాసం, విద్యా ప్రగతి, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం తదితర అంశాలపై విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ స్వప్న పార్వతమ్మ, డైరెక్టర్ కాలే నాయక్, మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ శకుంతల, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉపాధ్యాయులు సుధీర్ పుల్లారెడ్డి, వెంకటరమణ నాయక్, లలిత, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కందుకూరు పల్లిలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కన్వీనర్ సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కృష్ణమూర్తిలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.








# QR కోడ్‌తో భూవివాదాలకు చెక్..
**నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**గాండ్లపెంట** : భూవివాదాలకు చెక్ పెట్టడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత, భద్రతను పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల (గ్రాడీ) పంపిణీ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం వేపరాల గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో రూపొందించిన ఈ నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందిస్తోందన్నారు. పాస్ పుస్తకంలో పొందుపరిచిన క్యూ= కోడ్ను మొబైల్ ఫోన్తో స్కాన్ చేయడం ద్వారా సంబంధిత భూమి ప్రస్తుతం ఎవరి పేరుపై ఉందో, తాజా వివరాలను వెంటనే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. భూమి యజమానులు ఎక్కడ ఉన్నా తమ భూమికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవచ్చని, దీంతో అక్రమ నమోదులు, మోసాలను అరికట్టడం సులభమవుతుందని తెలిపారు. నూతన పాస్ పుస్తకాలలో ప్రత్యేక సెక్యూరిటీ ఫీచర్లు ఉండటంతో నకిలీ పాస్ పుస్తకాల సృష్టికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. గ్రామాలు, మండల స్థాయిలో ఇంకా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను వచ్చే ఒకటి నుంచి రెండు నెలల్లో పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ కలవతి, తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీఓ, రెవెన్యూ ఆర్ఐ, విలేజ్ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





### గాండ్లపెంట తహసీల్దార్ కార్యాలయాన్ని
# తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..
**పెండింగ్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలని ఆదేశం**

**గాండ్లపెంట** : శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



కార్యాలయ ప్రాంగణంతో పాటు వివిధ విభాగాల రికార్డులను పరిశీలించి, రెవెన్యూ సేవల అమలు తీరును సమీక్షించారు. భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ దరఖాస్తులు, ఇతర రెవెన్యూ సేవల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జాయింట్ కలెక్టర్, పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను అనవసర జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన ఆయన, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ సేవలు ప్రతి పౌరుడికి సులభంగా, పారదర్శకంగా అందేలా రెవెన్యూ అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో కదిరి ఆర్డీఓ కలవతి, తహసీల్దార్ నరసింహులు, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యం
**: గ్రామాలు, విద్యాసంస్థల్లో పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**ధర్మవరం** : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజలకు





చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం డీఎస్పీ జగన్నాథరావు ముదిగుబ్బ మండలంలోని నాగారెడ్డిపల్లి, మొలకవేముల గ్రామాలను సందర్శించి గ్రామస్తులతో సమావేశమయ్యారు. రానున్న వినాయక చవితి ఉత్సవాలు, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని, ఎన్నికల సమయంలో చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతో పండుగలు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ సునీత, ఎస్ఐలు పాల్గొన్నారు. అదే విధంగా కదిరి రూరల్ పరిధిలోని తలుపుల జూనియర్ కళాశాలలో సీఐ నాగేంద్ర బాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసాలు, మహిళలపై జరిగే నేరాలు, సంబంధిత చట్టాలపై విద్యార్థినులకు వివరించారు. నల్లచెరువు, తలుపుల మండలాల కేజీబీవీ పాఠశాలల్లో పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, సైబర్ మోసాలు, డయల్-100 సేవలు, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### దేశ ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు

# మార్పు రావాలి

**కార్పొరేట్ కబందాస్థాల నుండి దేశానికి విముక్తి కలగాలి**

**దేశంలో మహిళ, దళిత, గిరిజనుల, మైనార్టీలపై జరుగుతున్న దాడులు ఆగాలి**

**నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పన జరగాలి లేదంటే నిరుద్యోగ భృతి ఇవ్వాలి**

**అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి**

**మదనపల్లె పల్లె సాక్షి** : సాగునీటి త్రాగునీటి ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలి – సిపిఐ దేశవ్యాప్త పాదయాత్రలలో భాగంగా మదనపల్లెలో పాదయాత్రను ప్రారంభించిన



సిపిఐ జాతీయ సీనియర్ నాయకులు కే నారాయణ దేశంలోని ఉన్న ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల నుండి విముక్తి కలగాలన్న కార్పొరేట్ రంగాల కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మార్పు కావాలి మార్పు అవసరం అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశవ్యాప్తంగా ఈనెల 15వ తేదీ వరకు చేపట్టిన పాదయాత్రలో భాగంగా అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో గురువారం ఉదయం ఎన్టీఆర్ సర్కిల్ నుండి సిపిఐ జాతీయ సీనియర్ నాయకులు కే నారాయణ పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్రను ఉద్దేశించి కే నారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందని అధికారంలోకి రాకముందు దేశ అభివృద్ధి జరగాలంటే ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఉపాధి కల్పన జరుపుతామని నమ్మబలికి అధికారం వచ్చాక దేశ ప్రజల నడ్డి విరుస్తున్నారని దేశంలో రోజురోజుకు నిత్యావసర ధరలు ఆకాశం వైపు పరుగులు పెడుతున్నాయని ఒకే దేశం ఒకే ఓటు అన్నవారు రెండు మూడు రకాల జీఎస్టీ ల బదులు ఒకే జీఎస్టీ ఎందుకు పెట్టరని పెట్రోల్ డీజిల్ గ్యాస్ వీటిని జిఎస్టి లోకి ఎందుకు చేర్చరని ఆయన ప్రశ్నించారు. మహిళలను అగ్రభాగాలు నిలబెడతానన్న మాటలు కనీసం మహిళ బిల్లును అమలు చేసే పరిస్థితి లేదని వాళ్లను రక్షించడంలో కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందినరని దేశవ్యాప్తంగా ప్రతి గంటకు మహిళలపై అఘాయిత్యాలు 51 కేసులు నమోదవుతున్నాయి అంటే ఏమాత్రం మహిళలకు రక్షణ ఉన్నదో అర్థమవుతుందని అలాగే దళితులపైన గిరిజనుల పైన దాడులు చేసి వారికి ఉన్న భూములను దౌర్జన్యంగా లాక్కుంటారని వాళ్ళపై దాడులు చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అవుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని వారన్నారు. దేశంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మాట మరచి ఉన్న ఉద్యోగాలు ఊడబరికి ఇళ్లకు పంపిస్తున్నారని. నిరుద్యోగులకు ఉద్యోగమైనా చూపించాలని లేదా నిరుద్యోగ భృతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉన్న ఎమ్మెల్యేలంతా ముఖ్యమంత్రి లేనని ప్రతి ఎమ్మెల్యే ఆయా నియోజకవర్గాలలో దోచుకున్న వారికి దోచుకున్నంత అని ఏ ఒక్కటి వదలకుండా దోచుకుంటున్నారని అన్నారు. మరోవైపు ప్రశ్నించడానికి పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీకి భజన చేయడానికి తప్పితే ప్రశ్నించడం లేదన్నారు. మదనపల్లె ఆర్డిఓ కార్యాలయం కాలిపోయి రెండు సంవత్సరాలు అయిపోయిన ఇంతవరకు దాని గురించి భూ మాఫియా వారిని కాపాడడం కోసమే ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది తప్పితే బాధితులకు న్యాయం చేసిన పరిస్థితి లేదని అన్నారు. మదనపల్లె జిల్లాకు ఎంతో చారిత్రిక నేపథ్యం ఉన్నదని అలాంటి మదనపల్లి కు అన్నమయ్య పేరు పెట్టడం సబబు కాదని జిడ్డు కృష్ణమూర్తి పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తవుతున్న ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్రానికి రావలసిన విభజన హామీలు తీసుకురావడంలో వైఫల్యం చెందారని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం నరేంద్ర మోడీకి భజన బృందంగా మారిపోయారని అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడం దుర్మార్గమని ప్రభుత్వ వైద్య విద్యనే అందించాలని అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి జిల్లాలో గంజి కేంద్రాలను పశుగ్రాస కేంద్రలను ఏర్పాటు చేయాలని హంద్రీనీవా కాలువ పూర్తి చేసి ఈ జిల్లాలో ఉన్నటువంటి చెరువులను నింపాలని మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మదనపల్లె వాసులకు త్రాగునీరు అందించాలని బిటి కళాశాలను యూనివర్సిటీగా మార్చాలని వారు డిమాండ్ చేశారు నేటి నుండి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో అన్ని ప్రాంతాలలో పాదయాత్ర ద్వారా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు ఏమున్నాయో వాటిని తీసుకొని ఈనెల 17వ తేదీ నుండి 28వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వాటి పరిష్కారం కొరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అనంతరం దేశవ్యాప్త పాదయాత్రలు ముగింపు సెప్టెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీలో ముగుస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప కార్యవర్గ సభ్యులు సాంబశివ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి నాయకులు రెడ్డి శేఖర్ నరేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కే మాధవ్ ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయన్ డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి హరి, తిరుమల ,దేవా ,సురేష్ ,బాలు, భార్గవి నవ్య రెడ్డప్ప మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర ఎన్టీఆర్ సర్కిల్ నుండి మొదలయ్యి బెంగళూరు బస్టాండ్ మీదుగా చిత్తూరు బస్టాండ్ వరకు కొనసాగింది.

### అక్రమంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై

# తక్షణ చర్యలు తీసుకోవాలి

**ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు వెంకట్ యాదవ్**

**పుంగనూరు ,పల్లె సాక్షి, ఆగస్టు 06,** చిత్తూరు జిల్లాలో గుర్తింపు (Recognition) లేకుండా, సంబంధిత ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల



నుంచి అడ్మిషన్లు చేపట్టి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారంపై పూర్తి ఆధారాలు, వివరాలతో ఈరోజు చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) గారికి ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గుర్తింపు లేని విద్యాసంస్థల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యాసంస్థలు నిర్వహించడం, అధిక ఫీజులు వసూలు చేయడం, విద్యార్థులను తప్పుదోవ పట్టించడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) గారు, సమర్పించిన వివరాలను పరిశీలించి వెంటనే విచారణ చేపడతామని తెలిపారు. గుర్తింపు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థలు ఉన్నట్లు తేలితే, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అడ్మిషన్ తీసుకునే ముందు సంబంధిత విద్యాసంస్థకు ప్రభుత్వ గుర్తింపు, అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఈ సందర్భంగా సూచించింది. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే అక్రమ విద్యాసంస్థలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని సంఘం స్పష్టం చేసింది.

# మంత్రి లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపించాలి**

**నిరుద్యోగ భృతి వెంటనే ప్రకటించాలి....ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి**





**పీలేరు ఆగస్టు 6 పల్లె సాక్షి :** డీఎస్సీలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలు, లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలనే డిమాండ్లతో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి పక్కన రిలే నిరాహార దీక్షలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ డీఎస్సీని కూడా సక్రమంగా నిర్వహించలేని దుస్థితికి దిగజారిందని విమర్శించారు. డీఎస్సీలో మెరిట్ విద్యార్థులకు పూర్తిగా అర్హతగల అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నియామకాలు జరిపినట్లయితే ఇన్ని అవకతవకలు జరిగేవి కావన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేన్నర సంవత్సరం అవుతున్నా ఫీజు రీఎంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదన్నారు. ఉన్నత విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు.

**మంత్రి పదవికి లోకేష్ అనర్హుడు...** రాష్ట్ర మంత్రి పదవికి నారా లోకేష్ అనర్హుడని వైఎస్సార్సీపీ నాయకులు పెద్దిరెడ్డి సుదీర్ రెడ్డి అన్నారు. రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డీఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని పక్కకు పెట్టి రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేయడం, నాయకులపై అక్రమ కేసులు పెట్టడానికి ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు.

**రిలే నిరాహార దీక్షకు విశేష స్పందన...** స్థానిక నాలుగు రోడ్ల కూడలి పక్కన వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు విశేష స్పందన లభించింది. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల తోపాటు పెద్ద ఎత్తున విద్యార్థులు. యువకులు తరలివచ్చారు. నాలుగు రోజుల పాటు జరిగే రిలే నిరాహార దీక్షకు మొదటి రోజు భారీ ఎత్తున తరలి రావడంతో విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ కమీషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్రెడ్డి, రమేష్రెడ్డి, శివారెడ్డి, జెడ్పీటీసీలు రత్నశేఖర్రెడ్డి, గజ్జెల శృతి. పార్టీ నాయకులు హరిప్రసాద్రెడ్డి. మంచూరి మధుసూదన్రెడ్డి, రాహుల్ చక్రవర్తిరెడ్డి. చక్రధర్, మహితా ఆనంద్, జయరామచంద్రయ్య. ఎన్.వి. చలపతి, హరిత, పెద్దోడు, భువనేశ్వర్రెడ్డి, లోక, అరుణ. రాజ్యలక్ష్మి. లక్ష్మీ. చంద్రారెడ్డి, నీరజ, భానుప్రకాష్రెడ్డి, అమరనాథరెడ్డి, షాకీర్, మునీర్, అబీద్, దావూద్, షబ్బీర్, సఫూరా, యల్లప్ప. భాస్కర్రెడ్డి. ఉమకాంత్రెడ్డి. నారే వెంకటరమణారెడ్డి, ఉదయ్, ప్రసాద్రెడ్డి. భవనం వెంకటరమణారెడ్డి. బి.డి. మహేశ్వర్రెడ్డి. రాజేశ్వరి. మస్తాన్. జనార్ధన్రెడ్డి, నరసింహారెడ్డి, సరేంద్రరెడ్డి, విజయశేఖర్రెడ్డి, మల్లికార్జున, వినోద్కుమార్ గౌడ్, రమణ. చక్రపాణిరెడ్డి, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### వ్యాధుల నియంత్రనకు ప్రత్యేక

# టీకాల కార్యక్రమం : డా:శ్రీగిరీష

**పీలేరు పల్లె సాక్షి :** వ్యాధి నిరోధక టీకాలు, రోగ నిరోధకతను పెంచి వ్యాధుల నుండి రక్షణ కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని పి.హెచ్.సి తలుపుల



ప్రదానవైద్యాధికారులు డా: శ్రీగిరీష డా: చంద్రశేఖర్ సంయుక్తంగా తెలిపారు. కోటపల్లె హై స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక టీకా వేయి కార్యక్రమములో బాగంగా అంగుటివాపు,(డిప్తిరియా) కోరింతదగ్గు (పెర్టుసిస్) ధనుర్వాత (టేటానస్) వ్యాధులు తీవ్రమైన అనారోగ్యానికి కారణమయ్యే అత్యంత ప్రాణాంతక అంటు వ్యాధులని, ఈ మూడు వ్యాధుల నుండి అదనపు రక్షణ కల్పించడానికి, డి.పి.టి మరియు డిటి మొ: టీకాలు నిర్దేశించిన వయస్సు 5,సం:10 సం మరియు16 సంవత్సరాల విద్యార్థులకు,ఆగస్టు 3 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు ప్రత్యేక టీకా వేయి కార్యక్ర మము అన్ని ప్రైవేటు ,ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇంటర్మీడియట్ కళాశాలలో ,సూక్ష్మ ప్రణాళికవారిగా నిర్వహించడం జరుగునని, డా గిరీష మరియు డా: చంద్రశేఖర్ తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఈఓ కొండయ్య, హెడ్మాస్టర్ శివశంకర, పీహెచ్ఎన్ కుసుమ, ఏఎన్ఎం భార్గవి, లక్ష్మి ,సి.హెచ్.ఓ చంద్రకళ, ఆశ కార్యకర్తలు

# పోలీసు జాగిలం 'రాజా' కన్నుమూత

**రాయచోటి, ఆగస్టు 06 పల్లె సాక్షి :** వీఐపీ బందోబస్తు, పేలుడు పదార్థాల గుర్తింపులో విశేష సేవలందించిన అన్నమయ్య జిల్లా పోలీసు జాగిలం 'రాజా' (ల్యాబ్రడార్) అనారోగ్యంతో గురువారం కన్నుమూసింది. రాయచోటిలోని పాత పో లీసు క్వార్టర్స్ లో రాజా పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పూలమాల వేసి నివాళు లర్పించి, పోలీస్ శాఖకు రాజా అందించిన సేవలను కొనియాడారు. అనంతరం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు గౌరవప్ర దంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమో హన్, సీఐలు చలపతి, రోషన్, కృష్ణంరాజు నాయ క్, చాంద్ బాషా, ఆర్ఐ (అడ్మిన్) శ్రీ యు. రంగనాథ్ బాబు, ఎస్ఐ లు, డాగ్ స్క్వాడ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని రాజాకు కడసారి వీడ్కోలు పలికారు.





### పశుసంపద మరియు కోళ్లవుత్పాదకత మీద ఎల్‌నినో ప్రభావాలపై

# శ్రీ వేంకటేశ్వర పశువైద్య వర్శిటీలో వెబినార్

**తిరుపతి పల్లె సాక్షి :** శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో "పశుసంపద మరియు కోళ్లపై ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనే వ్యూహాలు" అనే అంశంపై ఆగస్టు 6 మరియు 7 తేదీలలో రెండు రోజుల ఆన్‌లైన్ వెబినార్‌ను ప్రారంభమయినది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని క్షేత్రస్థాయి పశువైద్యులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు సిబ్బంది, ప్రగతిశీల రైతులు, పాల్గొన్నారు. కార్యక్రమానికి విస్తరణ సంచాలకులు డా. బి. శోభామణి స్వాగత ప్రసంగం చేశారు. ఆమె మాట్లాడుతూ, ఎల్‌నినో అనేది భారతదేశానికి దూరంగా ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్రంలో ప్రారంభమయ్యే ఒక సహజ వాతావరణ ప్రక్రియ అని వివరించారు. ప్రతి కొన్ని సంవత్సరాలకు ఒకసారి మధ్య మరియు తూర్పు పసిఫిక్ మహాసముద్రంలోని ఉపరితల జలాల ఉష్ణోగ్రత సాధారణం కంటే ఎక్కువగా పెరుగుతుం ది. ఈ మార్పు ప్రపంచవ్యాప్తంగా గాలుల ప్రవాహం మరియు వాయు పీడన వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. దాని ప్రభావంగా భారతదేశ నైరుతి రుతుపవనాలు బలహీనపడతాయి. జూన్ నుండి సెప్టెంబర్ వరకు కురిసే ఈ వర్షాలపైనే దేశ వ్యవసాయ వ్యవస్థ ప్రధానంగా ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా, అధిక పాల ఉత్పత్తి చేసే పశువులు, రైతులకు అత్యంత విలువైనవైనా, వేడి ఒత్తిడికి ఎక్కువగా గురవుతాయి. ఎందుకంటే వాటి శరీర జీవక్రియ వల్ల అంతర్గతంగా ఎక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది. దీని ప్రభావం కేవలం తాత్కాలికంగా పాల పరిమాణం తగ్గడం వరకు మాత్రమే పరిమితం కాదు. దీర్ఘకాలిక వేడి ఒత్తిడి వల్ల, పాలలో కొవ్వు శాతం తగ్గుతుంది, పాల ద్వారా రైతులకు



వచ్చే ఆదాయం తగ్గుతుంది, పశువుల సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది, గర్భస్రావాలు పెరిగే అవకాశం ఉంటుంది, కొన్ని సందర్భాల్లో ముందస్తు ప్రసవాలు జరగవచ్చు, తక్కువ బరువుతో దూడలు పుట్టే అవకాశం ఉంటుంది. ఇంకా ఇలాంటి దుష్ఫలితాలు ఎన్నో వుంటాయి కాబట్టి, రెండు రోజుల పాటు ఈ ఆన్లైన్ సదస్సుని ప్రారంభిచడం జరిగిందన్నారు. ఈ రోజు, రేపు కూడా ఈ వెబినర్ వుంటుంధి అన్నారు శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి డా జీ ఎ రమణ తన ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితుల్లో పశువులకు అవసరమైన పచ్చిమేత, పొడి మేత మరియు దాణా కొరత ఏర్పడటమే కాకుండా వాటి ధరలు కూడా గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఈ వెబినార్‌లో విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ అధ్యాపకులు తమ తమ అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా శాస్త్రీయ సమాచారాన్ని అందిస్తానన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు పశువుల మేత మరియు దాణా పదార్థాలను అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. లేదంటే మేత నాణ్యతను లేదా పరిమాణాన్ని తగ్గించాల్సి వస్తుంది. ఈ పరిస్థితులు పాల ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తాయి. సాధారణ సంవత్సరాల్లోనే భారతదేశంలో పశుగ్రాస కొరత కొనసాగుతుండగా, బలహీనమైన రుతు పవనాల కారణంగా ఈ కొరత మరింత తీవ్రమవుతుందని ఆయన వివరించారు. తదనంతరం పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు మాట్లాడుతూ, ఎల్‌నినో వల్ల పశుసంపదపై కలిగే ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు తగిన చర్యలను సూచించాలని ప్రభుత్వం అన్ని వ్యవసాయ మరియు పశు వైద్య విశ్వవిద్యాలయాలకు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. పశుసంరక్షణలో రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని ప్రముఖ అధ్యాపకులు తమ తమ అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు. పశువులు మరియు పౌల్ట్రీలో ఆశ్రయ నిర్వహణ, మేత నిర్వహణ, వ్యాధుల నిర్వహణ వంటి ముఖ్యమైన అంశాలపై అధ్యాపకులు సమగ్రంగా ప్రజెంటేషన్లు అందించారు. ఈ వెబినార్ కార్యక్రమం రేపు కూడా కొనసాగుతుంది. రెండురోజుల పాటు జరిగే ఈ సదస్సుకు విశేష స్పందన వచ్చిందని విస్తరణ సంచాలకులు డా. బి. శోభామణి సంతోషం వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ

# 188వ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు

### చైర్మెన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కీలక నిర్ణయాలు

**తిరుపతి పల్లె సాక్షి :** ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎచ్‌డీసీ) 188వ బోర్డు సమావేశం సంస్థ చైర్మన్, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యులు, రాష్ట్ర జాయినింగ్ కమిటీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డు, జీవిత సోమశేఖర్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) విశ్వ ప్రత్యేక విధుల అధికారి (ఓఎస్డీ) లక్ష్మీనాథ్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పలువురు అధికారులు ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా హస్తకళాకారుల సంక్షేమం, లేపాక్షి సంస్థ అభివృద్ధి, కొత్త షోరూమ్‌ల ఏర్పాటు, మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం, సాంప్రదాయ కళలకు ప్రోత్సాహం, కళాకారుల జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న కళాకారులకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత మద్దతు అందించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. సంస్థ అభివృద్ధిలో భాగంగా నెల్లూరు జిల్లాలో కొత్త లేపాక్షి షోరూమ్‌ను రాబోయే మూడు నెలల్లో ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రస్తుతం ఈ షోరూమ్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన, అంతర్గత అలంకరణ పనులు, విక్రయాల విభాగం ఏర్పాటు, సిబ్బంది నియామక ప్రక్రియలు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. త్వరలోనే ఈ షోరూమ్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రముఖ





పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి, తిరుపతి ప్రాంతాల్లో కూడా కొత్త లేపాక్షి షోరూమ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో షోరూమ్‌ల ఏర్పాటుకు సంబంధించి స్థలాల ఎంపిక, నిర్మాణ పనులు, నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ఇప్పటికే ప్రాథమిక చర్యలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఈ షోరూమ్‌ల ద్వారా హస్తకళాకారులు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ లభించడంతో పాటు వారి ఆదాయం కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సంప్రదాయ కళలను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, కొత్త నమూనాలను రూపొందించడం, అంతర్జాతీయ మార్కెట్లలో లేపాక్షి ఉత్పత్తులకు మరింత గుర్తింపు తీసుకురావడం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో రాష్ట్రంలోని హస్తకళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. హస్తకళాకారుల జీవనోపాధిని మెరుగుపరచడం, సంప్రదాయ కళలను భావితరాలకు అందించడం, లేపాక్షి సంస్థను మరింత బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి హస్తకళాకారుడికి ప్రభుత్వ సహకారం అందేలా చర్యలు చేపడతామని, కళాకారుల ప్రతిభకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

# చేర్చడమే మా లక్ష్యం

**- ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**

**పీలేరు, కె.వి పల్లి మండలాల్లో డోర్ టు డోర్ ప్రచారం కూటమి ప్రభుత్వం**

**రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించిన ఎమ్మెల్యే**

**పీలేరు పల్లె సాక్షి :** కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ అందేలా చూస్తామని, ప్రభుత్వ సేవలు, సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి మరింత చేరువయ్యేలా కృషి చేస్తానని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలంలోని గర్నిమిట్ట, పీలేరు పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్ట, పద్మావతి నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం కూటమి శ్రేణులతో కలిసి డోర్ టు డోర్ (డి2డి) కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు స్పష్టంగా వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో మంజూరైన మౌలిక వసతులు, రహదారులు, తాగునీటి ప్రాజెక్టులు, పట్టణ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందుంచారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చేసిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలుచూసి, గ్రామ భవిష్యత్తుకు సరియైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తమకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను వ్యక్తిగతంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ సుబ్బయ్య,కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, నల్లారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు






## పీలేరులో పలుచోట్ల

# హైమాస్ లైట్ల ప్రారంభం

**వీధులన్నీ వెలుగులతో కళకళ ...ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యం**

**పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే నల్లారి**

**పీలేరు పల్లె సాక్షి :** పీలేరు పట్టణాన్ని ఆధునిక పట్టణంగా తీర్చిద్దే క్రమంలో పలు వీధుల్లో కొత్త పంచాయతీ ఎల్ఈడీ లైట్లను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని కోటపల్లి సర్కిల్, నాలుగు రోడ్ల కూడలి, అంబేద్కర్ సర్కిల్, కొండారెడ్డి సర్కిల్ అవసరమైన చోట్ల చీకటి ప్రాంతాలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ లైట్లను ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో మహిళలు, విద్యార్థులు, వృద్ధులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ లైట్లు ఎంతో ఉపయోగపడతాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన పీలేరు పట్టణంలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధి లైట్ల వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి వీధి ప్రకాశవంతంగా ఉండాలి. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదు అనేదే తమ ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పీలేరు పట్టణంలోని మిగిలిన వీధుల్లోనూ దశలవారీగా లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు, స్థానిక ప్రజలు పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే చర్యలను అభినందించారు.





# అణగారిన వర్గాల ఆత్మగౌరవ స్వరం గద్దర్

**- డీవీఎంసీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు**

**పీలేరు పల్లె సాక్షి :** ప్రజాయుద్ధ నౌక, ప్రజాకవి గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా నేడు పీలేరు పట్టణంలోని స్థానిక భాస్ కార్యాలయంలో భారతీయ అంబేద్కర్ సేన నియోజవర్గ అధ్యక్షులు యర్రబల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు విచ్చేసి గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి ప్రజల కష్టసుఖాలను తన పాటల్లో ప్రతిబింబింపజేసి, అణగారిన వర్గాల ఆవేదనను దేశవ్యాప్తంగా వినిపించిన అరుదైన ప్రజాకవి గద్దర్ అని కొనియాడారు. కళను ప్రజల కోసం, సమాజ మార్పు కోసం వినియోగించిన గొప్ప సాంస్కృతిక యోధుడు గద్దర్ అని పేర్కొన్నారు. ఆయన గాత్రం కోట్లాది మంది పేదలు, దళితులు, గిరిజనులు, కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాలకు ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని వీరు కొనియాడారు.ప్రజా ఉద్యమాల చరిత్రలో గద్దర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, అన్యాయం, వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన నిరంతరం తన గళాన్ని వినిపించారని, సామాజిక అసమానతలు తొలగి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు లభించే సమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం గద్దర్ శ్రమించారని ఆయన జీవితం త్యాగానికి, ధైర్యానికి, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిందని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గద్దర్ విశేష కృషి చేశారని, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆయన జీవితాంతం శ్రమించారని తెలిపారు. నేటి యువత గద్దర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజల సమస్యల పరిష్కారానికి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.లిఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు యర్రబల్లి మల్లికార్జున, పల్లెపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, వై .మల్లికార్జున ,హరీష్,బాబు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్‌కు

# లోకేష్ అభినందనలు

**పీలేరు పల్లె సాక్షి :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా లోకేష్ అభినందనలు తెలుపుతూ పీలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు కు లేఖ, తెలుగు దేశం పార్టీ టోపి ని పంపారు. మై టిడిపి యాప్ లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ కిషోర్ నాయుడు నియోజకవర్గం లోనే ముందజ లో ఉన్నారని ఆయన స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పార్టీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను టెక్నాలజీ ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలని కార్యకర్తలను కోరారు. భవిష్యత్తులో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సరైన హోదా కల్పించడం జరుగుతుందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.



## ఘనంగా వల్లి దేవసేన సమేత..

# సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం

**చౌడేపల్లి ఆగష్టు 6 (పల్లె సాక్షి) :** ఆడికృతిక పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక మృత్యుంజయ స్వామి దేవస్థానంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువజామునే స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు జరిపారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవంలో ఉభయదారులుగా బొగ్గారపు సుబ్రహ్మణ్యం, ఉషారాణి, అమరావతి శ్రీనాథ్, రేవతి, కిషోర్, జీవనజ్యోతి, పోస్ట్ కృష్ణమూర్తి, ప్రవీణ్ రెడ్డి లతో పాటు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. కళ్యాణానంతరం ఆలయ వర్గాలు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిపరవశంలో మునిగిపోయింది.



## భాకరాపేటలో పారిశుధ్య కార్మికులకు

# దుస్తులు, సామాగ్రి పంపిణీ

**భాకరాపేట పల్లె సాక్షి :** చిన్న గొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు గురువారం టిడిపి నాయకులు,అధికారులు యూనిఫారాలు, దుస్తులు సోపులు, చెప్పులను పంపిణీ చేశారు...ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామం లో కార్మికులు అంకితభావంతో పనిచేస్తున్నారని, వర్షము, ఇతర ప్రతికూల పరిస్థితులు ఎదురైనా కార్మికులు ఎంతో అంకితభావం తో పనిచేస్తున్నారని, దీనిని గుర్తిస్తున్న కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి అన్ని రకాలుగా సహకారం అందిస్తుందన్నారు.. ఇటువంటివి ఇచ్చి ప్రోత్సహించడం వల్ల వారు కూడా అంకితభావంతో పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు వెంకటరత్నం నాయకులు లోకనాథం సుబ్రహ్మణ్యం సుదీర్, ప్రత్యేక అధికారి మురళి,కార్యదర్శులు వెంకటేష్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## టెటనస్, డిప్తేరియా టీకాల క్యాంపులను

# సద్వినియోగం చేసుకుందాం

**డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ**

**వాయల్పాడు పల్లె సాక్షి :** టెటానస్(దనుర్వాతం)డిప్తేరియా (కంఠసర్పి )టీకాల క్యాంపులను సద్వినియోగం చేసుకుందాం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మండలం లోని చింతపర్తి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డాక్టర్ జులేక మరియు హెచ్. ఎమ్. రెడ్డెప్ప రెడ్డిల ఆధ్వర్యంలో టి. డి. టీకాల ప్రత్యేక క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈనెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు టి. డి. వ్యాక్సినేషన్ క్యాంపులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుచున్నదని అన్నారు. ఈ శిబిరాలలో ఐదు సంవత్సరములు పూర్తి అయి ఏడు సంవత్సరాల మధ్య వయసు లో ఉండి గతం లో డి. పి. టి. టీకాలు తీసుకోని వారికి మరియు 10సంవత్సరములు వయసు ఉన్న పిల్లలకు టి. డి. వ్యాక్సిన్ గతంలో వేసుకోని వారికి మాత్రమే అలాగే 16సంవత్సరాల వయసు లో ఉన్న వారికి టి. డి. వ్యాక్సిన్ గతం లో ఈ టీకా వేసుకోని వారికి మాత్రమే ఈ ప్రత్యేక శిబిరాలలో వేయడం జరుగుతుంది అన్నారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు మరియు పాఠశాలకు వెళ్ళని విద్యార్థులను కూడా గుర్తించి ఈ శిబిరాలలో ఈ టీకాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కంఠసర్పి మరియు ధనుర్వతం జబ్బులు బాక్టీరియాల వలన వస్తాయి. ఒకరి నుండి మరొకరికి గాలిద్వారా, తుంపరల ద్వారా వ్యాప్తి చెందుతాయి. ఈ వ్యాధులకు అంతర్గత కాలం ఐదు నుండి పది రోజులు ఉంటాయి. స్వర పెటిక లో తెలుపు లేదా బూడిద రంగు పొర ఏర్పడి, తాన్సిల్స్ వాపులు, గొంతు నొప్పి, జ్వరం, జలుబు, నీరసం, ఆయాసం ఉంటాయి. ధనుర్వాతం లో జ్వరం,కశీడరాలు బిగుసుకు పోవడం, మెడ, గొంతు, ముఖం కండరములు వాపు తో పాటు గట్టిగా బిగించినట్లు ఉండటం, నోరు తెరవలేక పోవడం వంటి లక్షణాలు ఉంటాయి. కావున ఇటువంటి అంటువ్యాదులు నుండి పిల్లలకు రక్షణ కల్పించాలని వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంపు చేసి సంరక్షణ కల్పించాలని ఈ ప్రత్యేక టీకాల శిబిరములను నిర్వహించడం జరుగుతుంది. పైన తెలిపిన వయసు వారు గతం లో ఈ టీకాలు వేసుకోని యెడల సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రం లో వేసుకోవాలని లేక ఆశాకార్యకర్తలను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు భానుబి, సీనియర్ ఏ. ఎన్. ఎమ్. హృదఈశ్వరి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**సొంత డబ్బులతో చిన్నారికి పునర్జన్మ...చేతులు కలిపిన 16 మంది వైద్యులు.**

**డాక్టర్ విజయ్ బాబు చొరవ వైద్యుల ఔదార్యం...శాంతిరామ్ ఆస్పత్రి సహకారంతో విజయవంతమైన శస్త్ర చికిత్స**

**బనగానపల్లె ఆగస్టు 6 పల్లె సాక్షి : బనగానపల్లె మండలం కాదు..** మానవత్వమే గొప్పదని నంద్యాల వైద్యులు చేతల్లో చూపించారు.ప్రాణం ముందు డబ్బు చిన్నదేనని నిరూపిస్తూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ పేద చిన్నారికి సొంతంగా నిధులు సమీకరించి శస్త్రచికిత్స చేయించి, కొత్త జీవితాన్ని అందించారు. నంద్యాల వైద్యుల ఈ మానవీయ స్పందన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.



ఉయ్యాల వాడ మండలం తొడు ములదిన్నె గ్రామానికి చెందిన రేఖ అనే చిన్నారి అత్యంత అరుదైన బడ్-చియారి (బుద్ధి.చీరీ) సిండ్రోమ్ వ్యాధితో బాధపడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా లక్షల మందిలో అరుదుగా కనిపించే ఈ వ్యాధి కారణంగా చిన్నారి తీవ్ర అస్వస్థతకు గురైంది. పేదరికం,తండ్రి లేకపోవడం,భారీ వైద్య ఖర్చులు ఇవన్నీ ఆ కుటుంబాన్ని నిరాశలోకి నెట్టాయి.

**చలించిన డాక్టర్ విజయ్ బాబు...** శ్రీకరి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చిన్నారిని పరీక్షించిన డాక్టర్ విజయ్ బాబు,పరిస్థితి విషమంగా ఉందని గుర్తించారు.ఖరీదైన శస్త్రచికిత్స అవసరమని తెలిసినా,ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితిని చూసి వెనక్కి తగ్గలేదు.డబ్బు లేదని చికిత్స ఆగకూడదు అన్న సంకల్పంతో ముందుకొచ్చారు. వైద్యులంతా ఒక్కటయ్యారు, డాక్టర్ విజయ్ బాబు తన సహచర వైద్యులకు విషయం వివరించగా, నంద్యాలకు చెందిన పలువురు వైద్యులు వెంటనే స్పందించారు. 15 మంది వైద్యులు కలిసి రూ. 1.50 లక్షలు అందించగా,మిగిలిన రూ. 1.50 లక్షలను డాక్టర్ విజయ్ బాబు స్వయంగా భరించారు. మొత్తం రూ. 3 లక్షలు సమీకరించి చిన్నారి చికిత్సకు అందించారు.

**శాంతిరామ్ ఆస్పత్రి సహకారం...** శస్త్ర చికిత్స కోసం అవసరమైన వైద్య సదుపాయాలను శాంతిరామ్ ఆస్పత్రి యాజమాన్యం కల్పించింది.ఆస్పత్రి యాజమాని రఘురాం,వైద్య బృందం కూడా సేవాభావంతో ముందుకు వచ్చి బెడ్ ఛార్జీలు,ఇతర ఆస్పత్రి ఖర్చుల్లో సహకరించడంతో చికిత్స సాఫీగా పూర్తయింది.

**విజయవంతమైన ఆపరేషన్...** ప్రత్యేక వైద్య బృందం నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతం కావడంతో చిన్నారి కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయింది.ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారికి కొత్త జీవితాన్ని అందించిన వైద్య బృందంపై ప్రశంసల వెల్లువ కురుస్తోంది

**మీ ఋణం తీర్చుకోలేను....** తన కుమార్తెను కాపాడిన వైద్యులందరికీ చిన్నారి తల్లి కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు



తెలిపింది,దేవుళ్లలా నా బిడ్డను కాపాడారు.మీ ఋణం ఎప్పటికీ తీర్చుకోలేను అని భావోద్వేగానికి గురైంది.

**మానవత్వం చిరంజీవి....** కార్పొరేట్ వైద్య వ్యవస్థపై విమర్శలు వినిపిస్తున్న ఈ రోజుల్లో నంద్యాల వైద్యులు చూపిన సేవాభావం వైద్య వృత్తి గొప్పతనాన్ని మరోసారి చాటిచెప్పింది. ఒక డాక్టర్ చొరవతోటి వైద్యుల ఔదార్యం..ఆస్పత్రి యాజమాన్యం సహకారం కలిసి ఓ చిన్నారికి పునర్జన్మను ప్రసాదించాయి. నంద్యాల వైద్యుల ఈ మానవీయ సేవ సమాజానికి ఆదర్శంగా నిలిచింది.

## వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత గౌ.శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగాకలిసిన

# చల్లా కుటుంబ సభ్యులు

**బనగానపల్లె ఆగస్టు 6 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం తాడేపల్లి లోని వై యస్ ఆర్ సీపీ కార్యాలయంలో వై యస్ జగన్మోహన్ రెడ్డి కలసిన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డిగురువారం



తాడేపల్లి లోని వై యస్ ఆర్ సీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రివర్యులు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత గౌ. శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన చల్లా కుటుంబ సభ్యులుఅందులో చల్లా విఘ్నేశ్వర్ రెడ్డితో పాటు కోయి లకుంట్ల మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్వర్గీయ గౌ. శ్రీ చల్లా రామక్రిష్ణారెడ్డి సతీమణి శ్రీమతి చల్లా శ్రీదేవిచల్లా రామక్రిష్ణారెడ్డి సోదరులు అవుకు మండలా ధ్యక్షులు గౌ. శ్రీ చల్లా రాజశేఖర్ రెడ్డి అవుకు గ్రామ మాజీ సర్పంచ్ గౌ. శ్రీ చల్లా అమర్ నాథ్ రెడ్డి అవుకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ గౌ. శ్రీ చల్లా రఘునాథ్రెడ్డికలిశారుచల్లా కుటుంబ సభ్యులతో వై యస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి రాజకీయ ఉజ్వల భవిష్యత్ కు అలాగే ఆయనకు ఎల్లవేళలా అండగా వుంటానని గట్టి భరోసా ఇచ్చారుఅందుకు చల్లా కుటుంబ సభ్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# సిఆర్ఎస్ ఫండ్స్ సద్వినియోగం చేసుకోండి

**పివిఆర్ గ్రూప్ సేవలు అద్వితీయం ...హెడ్మాస్టర్ జ్యోతి ప్రశంసలు**

**తిరుపతి,ఆగస్టు 6 : (పల్లె సాక్షి ప్రత్యేక ప్రతినిధి)** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఆర్ ఎస్ ) ఫండ్స్ ను పివిఆర్ గ్రూప్ ఆర్గనైజేషన్ ద్వారా విద్యార్థులకు అందించే సేవలు అద్వితీయమని ఎస్పీ జేఎన్ఎం హైస్కూల్ హెడ్మాస్టర్ జ్యోతి అభినందించారు. గురు వారం ఉదయం ఆ పాఠశా లలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. 16 ఏళ్ల లోపు బాల బాలికలకు సి ఎస్ ఆర్ ఫండ్స్ ను ఎలా వినియోగించుకోవాలో సవివరంగా తెలియజేసిన పివిఆర్ గ్రూప్ ప్రతినిధులు వెంకటరమణ, లక్ష్మయ్య సుకుమార్ లను ఆమె అభినందించారు. ప్రతి విద్యార్థి వారి సేవలను వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఆ పాఠశాలలో ఇటీవల జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పివిఆర్ గ్రూప్ ప్రతినిధులు హెడ్మాస్టర్ జ్యోతి ఉపాధ్యాయుల బృందాన్ని విద్యార్థులను కొనియాడారు. ప్రతియత 100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఇమ్రాన్ ప్రతాప్ గర్హి...

# జన్మదిన వేడుకలు

**అభినందనలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు రెడ్డీ సాహెబ్,**

**మదనపల్లె నగరం, ఆగస్టు 6:(పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి)** ప్రముఖ ఉర్దూ కవి, రాజ్యసభ సభ్యులు మరియు కాంగ్రెస్ మైనారిటీ విభాగం జాతీయ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి



పుట్టిన రోజు వేడుకలు మద నపల్లె టౌన్ దొంతివీధి కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో రెడ్డీ సాహె బ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్, మైనారిటీ విభాగం నాయకులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ తనదైన శైలిలో షాయరీ (కవిత్వం) ద్వారా పార్లమెంట్‌లో మరియు బహిరంగ సభల్లో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాంగ్రెస్ వాణిని గట్టిగా వినిపించే నాయకుడని కొనియాడారు. ఇమ్రాన్ ప్రతాప్ గర్హి ప్రముఖ ఉర్దూ కవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆయన ప్రస్తుతం మహారాష్ట్ర నుండి కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సభ్యుడిగా, మరియు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) మైనారిటీ శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వివరించారు 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మొరాదాబాద్ నుండి పోటీ చేశారు. జూన్ 2021లో ూ×జజ మైనారిటీ విభాగం ఛైర్మన్‌గా నియమితులయ్యారు. జూన్ 2022లో మహారాష్ట్ర నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారని తెలియజేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని దృఢ సంకల్పంతో పని చేసే ఇమ్రాన్ ప్రతాప్ గర్హి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, మదనపల్లె టౌన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహబూబ్ పీర్, మదనపల్లె మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అలీ, సీనియర్ నాయకురాలు మీనా కుమారి, నాగరాజు, సయ్యద్ సమీర్, తేజ, బావజాన్, దస్తగిరి, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అవకతవకలపై లోకేష్...

# బాధ్యత వహించాలి

**మాజీ ఎమ్మెల్యే గంగుల**

**ఉయ్యాలవాడ, ఆగస్టు 6:( టుడే పల్లె సాక్షి)** కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో జరిగిన అవకతకులపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించి







రాజీనామా చేయాలని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు గురువారం మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కసాని రవీంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గంగుల బ్రిజేంద్రా రెడ్డి దీక్షకు సంఘీభావం తెలిపి అనంతరం వారికి నిమ్మరసం అందజేసి దీక్ష విరమణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా జెన్ జి చేపట్టిన నిరసనలకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్పోర్ట్స్ కోటాలో పేకాటను కూడా చేర్చి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడం దారుణమన్నారు. డీఎస్సీపై సిబిఐ విచారణ చేయించాలని కోరారు. లోకేష్ రాజీనామా చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బండారు వేణుగోపాలు, మండల బీసీ సెల్ అధ్యక్షులు లాగమ్మ గారి దస్తగిరి, సోషల్ మీడియా మండల కన్వీనర్ లక్ష్మీకాంత్ గౌడ్, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కల నిర్వహణ విద్యార్థులదే...

**ఉయ్యాలవాడ, ఆగస్టు 6:(టుడే పల్లె సాక్షి)** పాఠశాలలో నాటే మొక్కల నిర్వహణ విద్యార్థులదేనని ఎంపీడీవో నాగలక్ష్మమ్మ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనంత



అరణ్య కార్యక్రమంలో భాగంగా గురువారం ఉయ్యాలవాడ మోడల్ స్కూల్లో మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంఈఓ వీర ప్రతాప్ రెడ్డిలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలన్నారు. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణం పరిరక్షించడంతోపాటు సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు కార్యక్రమంలో ఏపీఓ హరికృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై సిబిఐ విచారణ చేపట్టాలి

**వైకాపా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిరాహార దీక్ష**

**బెల్లంకొండ/పెదకూరపాడు, ఆగస్టు 6,పల్లె సాక్షి,** భావితరాలకు తీర్చిదిద్దే పవిత్రమైన ఉపాధ్యాయ నియమకాల్లో కూటమి ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని బెల్లంకొండ మండల వైకాపా పార్టీ అధ్యక్షులు



అన్నేపురెడ్డి నర్సిరెడ్డి ఆరోపించారు.వైకాపా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు సూచనలతో పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ రిలే నిరాహార దీక్షలో వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్సిరెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన అస్తవ్యస్తంగా తయారైందని యువత భవిష్యత్తుకు వెన్నుముక లాంటి విద్య వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. తక్షణమే డీఎస్సీ మెరిట్ లిస్టును పారదర్శకంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ నియామకాల ప్రక్రియలో జరిగిన అవకతవకలు అక్రమాలపై వెంటనే (సి.బి.ఐ) విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థుల న్యాయ పోరాటానికి వైఎస్ఆర్ సీపీ అండ

**వైఎస్ఆర్ సీపీ నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే కాటసాని ...వైఎస్సార్సీపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి**

**బనగానపల్లె ఆగస్టు 6 పల్లె సాక్షి :** బనగానపల్లె పట్టణంలో వైఎస్ఆర్సీపీ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష



చేపట్టిన డీఎస్సీ అభ్యర్థులు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు బనగానపల్లె మండల యూత్ అజయ్ కుమార్ సురేష్ తరుణ్ కుమార్ సురేంద్ర మధు శేఖర్ అబ్దుల్ కపూర్ మధు హరికృష్ణ విజయకుమార్ ఓబులేష్ భాస్కర్, యువజన విభాగం నాయకులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఉద్యోగాల పేరుతో హామీలు ఇచ్చిన చంద్రబాబు, లోకేష్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను గాలి కొదిలేసింది..డీఎస్సీ నియామకాలపై తలెత్తిన సందేహాలు, అభ్యర్థుల ఆందోళనలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగావ్యవహరిస్తోంది లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో రాజకీయాలు చేయడం సరికాదు. పారదర్శకంగా వ్యవహరించి ప్రతి అభ్యర్థికి న్యాయం చేయాల్సిన బాధ్యత



ప్రభుత్వంపై ఉందిఅనిఅన్నారుఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చిన చంద్రబాబులోకేష్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించింది. ఉద్యోగాలు రాక, నిరుద్యోగ భృతి అందక లక్షలాది మంది యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. డీఎస్సీ నియామకాలపై తలెత్తిన సందేహాలను నివృత్తి చేసి, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి హామీలు అమలు చేయకుండా యువతను మోసం చేయడం ప్రజలు క్షమించరుడీఎస్సీ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనేపరిష్కరించాలిలేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి వైఎస్సార్‌సీపీ ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని కాటసాని రామిరెడ్డి హెచ్చరించారుడీఎస్సీ అభ్యర్థులకు



జరిగిన అన్యాయాన్ని వైఎస్సార్‌సీపీ ఎప్పటికీ సహించదని, విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం పార్టీ చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారుఅభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఈ నెల 10న విద్యార్థులు, నిరుద్యోగ యువతతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అవుకు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి అత్తర్ జావీద్ హుస్సేన్ అబ్దుల్ ఖైర్ సిద్ధం రామ్మోహన్ రెడ్డి అంబటి రవికుమార్ రెడ్డి సురేష్ జనార్దన్ రెడ్డి రామ సుబ్బారెడ్డి నీలి శ్రీనివాసులు మెట్టపల్లె వెంకటరమణ యువజన, విద్యార్థి విభాగం నాయకుల మండల నాయకులు, అనుబంధ విభాగాల లో వివిధ హోదాలో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు

APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

## చిన్నతుంబలం గ్రామానికి చెందిన
# వడ్డే పూజిత అదృశ్యం

**తల్లి వడ్డే ఉసేనమ్మ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మారుతి వెల్లడి**

**పెద్దకడబూరు ఆగస్టు 06 (పల్లెసాక్షి ):** మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామానికి చెందిన వడ్డే ఉసేనమ్మ భర్త వడ్డే చిన్న మారెన్నలకు ఇద్దరు కొడుకులు,ఇద్దరు కూతుర్లు



సంతానమని,రెండవ కూతురు పేరు వడ్డే పూజిత 14 సంవత్సరాలు,మంగళవారం రోజు మధ్యాహ్నాము పూజిత ఇంట్లో నుండి బహిర్భూమికి పోయి వస్తానని చెప్పి ఇంటికి రాకుండా వెళ్ళిపోయినదని అంతట తల్లిదండ్రులు గ్రామంలో మరియు బంధువుల కు ఫోన్ చేసి కూతురు ఆచూకీ కోసం వెతికిన ఆచూకీ దొరకలేదని,తన కూతురు పూజిత నాలుగు అడుగుల ఎత్తు మరియు చామనఛాయ రంగులో,నల్లటి పంజాబీ డ్రెస్ వేసుకొని ఉండినదని తల్లి వడ్డే ఉసేనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పెద్దకడుబూరు ఎస్ మారుతి విలేకరులకు తెలిపారు.

## అర్ధరాంతరంగా నిలిచిపోయిన...
# అంగన్వాడి భవనం...!!

**కాంట్రాక్టర్ కు బిల్లులు రాలేక నిలిచిపోయిన భవనం**

**ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చెందుతున్న కాంట్రాక్టర్**

**పెద్దకడబూరు ఆగస్టు 06(పల్లెసాక్షి ):** మండల పరిధిలోనే ముచ్చిగిరి గ్రామంలోనే అర్ధరాంతరంగా అంగన్వాడీ భవనం 01 నిలిచిపోయిందని అంగన్వాడి సెంటర్ కు వచ్చే





పిల్లలు యొక్క తల్లిదండ్రులు తెలియజేశారు.అంగన్వాడీ సెంటర్ 01 కాంట్రాక్టర్ మాజీ గ్రామ సర్పంచ్ హనుమంతు గత వైసిపిలో సర్పంచ్ గా కొనసాగుతున్నప్పుడు 14 లక్షలు నిధులను కేటాయించడం జరిగిందని ఈ భవనానికి 7 లక్షలు బిల్లు మాత్రమే మంజూరు కావడం జరిగిందని తెలిపారు.అంతే కాకుండా నా సొంత డబ్బులుతోనే అంగన్వాడీ సెంటర్ పూర్తి పనులను చేయించడం జరిగిందని సంబంధిత అధికారులకు,నాయకులు ఎన్ని సార్లు ఈ భవనాన్ని గురించి తెలియపరిచిన పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్న అంగన్వాడి సెంటర్ భవనానికి నిధులను కేటాయించకపోవడంతో అసంపూర్తిగానే ఈ భవనం నిలిచిపోయిందని అక్కడున్న స్థానిక గ్రామ ప్రజలు తెలిపారు.నూతన అంగన్వాడి భవనం ఆ సంపూర్తిగానే ఉండడంతో అంగన్వాడి సెంటర్ 02 నందు ఇద్దరు టీచర్లు ఇద్దరు ఆయాలు రెండు సెంటర్ పిల్లలు ఒకే సెంటర్ లోనే ఉండడంతో చాలా ఇబ్బందికరంగా పిల్లలకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.నూతన భవనానికి రావాల్సిన ఇంకా ఏడు లక్షల నిధులను కేటాయించి నిలిచిపోయిన పనులను పూర్తి చేసి ఈ సెంటర్ ను పిల్లలకు ఇబ్బందికరంగా లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు అధికారులును కోరారు.ఇలా అసంపూర్తిగానే ఉండటంతో ఆ సాంఘిక కార్యకలాపాలకు నిలియంగా మారుతుందని కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ నూతన అంగన్వాడి సెంటర్ ను పూర్తి పనులను చేయించి సెంటర్ కి వచ్చే పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.

## విద్యార్థుల ఎన్నికల..
# అవగహన సదస్సు

**బనగానపల్లె ఆగస్టు 6 పల్లె సాక్షి** బనగానపల్లె పట్టణం పెండేగంటి నగర్ లోని శ్రీ చైతన్య మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న శ్రీ ధాత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు





బుధవారం విద్యార్థి ఎన్నికలు ఎ జీ ఎమ్ సురేష్ ఆదేశం మేరకు నిర్వహించడం జరిగిన ది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ చౌదరి కోఆర్డినేటర్ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు గురించి ఎన్నికల గొప్పతనం, ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి, ఓటు విలువ గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థులు తమ ఓటు హక్కును వినియో గించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోత్స్న డీన్ హరీష్ ప్రైమరీ ఇంచార్జ్ హైమావతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ స్వర్ణలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన జోరుగా ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం

**టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మోట్రూ రామాంజనేయులు**

**పెద్దకడబూరు ఆగస్టు 06 (పల్లెసాక్షి ):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 45







రోజుల ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంను మంత్రాలయం ఇంచార్జి యన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున సలహాలుతో పెద్దకడబూరులో యూనిటీ ఇన్చార్జి అంజి ఆధ్వర్యంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోట్రూ రామాంజనేయులు,ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. మండలంలో కల్లుకుంట,కమ్మదహాల్ మేఘడోన, గంగుల పాడు, గవిగట్టు, బాపులదొడ్డి, రాగిమాన్ దొడ్డి,గ్రామాలలో ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ,కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలితాలను వివరించారు. ప్రతి కుటుంబానికి ఇంటింటా తెలుగుదేశం కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునేప్ప,బీసీ నరసప్ప,నర్సిరెడ్డి, మునిస్వామి డీలర్ కోసి హనుమంతు,మారే దాసప్ప, యు. ఈరన్న, మారే బంగారయ్య, రాముడు,రాఘవరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ ప్రత్యేక దృష్టి

**కోసిగి మండలంలో భూ సమస్యపై క్షేత్రస్థాయి నిజ నిర్ధారణ చేపట్టిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు**

**15 రోజుల్లో సమగ్ర ఏటీఆర్ సమర్పించాలని రెవెన్యూ, పోలీసు శాఖలకు ఆదేశాలు...రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు)**

**పెద్దకడబూరు ఆగస్టు 6:(పల్లెసాక్షి )** అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ ప్రత్యేక దృష్టి







చేపట్టిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం పేర్కొన్నారు.రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ గౌరవ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ ఆదేశాల మేరకు గురువారం కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కోల్మన్‌పేట గ్రామంలోని సర్వే నెంబర్లు 232/1,232/2లో గల 3.92 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించి దాసరి సంగీతమ్మ సమర్పించిన ఫిర్యాదుపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం (దాసు) క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ (ఫ్యాక్ట్ ఫైండింగ్) నిర్వహించారు.ఈ సందర్భంగా సంబంధిత భూమిని ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషన్ సభ్యులు,రెవెన్యూ మరియు పోలీసు శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను సేకరించారు.అలాగే బాధితురాలు,గ్రామ ప్రజలు మరియు సంబంధిత వ్యక్తుల వాదనలు, అభిప్రాయాలను తెలుసుకుని సంఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం (దాసు) మాట్లాడుతూ...దాసరి సంగీతమ్మ సమర్పించిన ఫిర్యాదు ఆధారంగా గౌరవ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ఎస్.జవహర్ ఆదేశాల మేరకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ సభ్యునిగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు.పరిశీలనలో వెల్లడైన అంశాలు, సంబంధిత శాఖల అధికారులు సమర్పించిన వివరాలు, బాధితుల వాంగ్మూలాలు,క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని సమగ్ర నివేదిక రూపంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు సమర్పిస్తామని తెలిపారు.ఆ నివేదికను పరిశీలించిన అనంతరం గౌరవ ఛైర్మన్ తదుపరి చర్యలపై తగిన ఆదేశాలు జారీ చేస్తారని పేర్కొన్నారు.రాష్ట్ర ఎస్సీ కమిషన్ దళితుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని,బాధితులకు న్యాయం జరిగేలా చట్టబద్ధమైన చర్యలు చేపట్టేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.భూ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర చర్యల నివేదిక ను 15 రోజుల్లోగా రాష్ట్ర ఎస్సీ కమిషన్‌కు సమర్పించాలని రెవెన్యూ శాఖ మరియు పోలీసు శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.నివేదిక అందిన అనంతరం కమిషన్ నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఆర్డీవో అరుణ దేవి,తహశీల్దార్ వేణు గోపాల్ శర్మ,సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ్, బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు..

**కోసిగి టుడే ( పల్లె సాక్షి) ఆగస్టు 06 :** కోసిగి మేజర్ పంచాయతీ డౌన్ లో 12వ సెంటర్ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు బిడ్డ పుట్టిన అరగంట లోపే తల్లిపాలు పట్టించాలి



ముర్రుపాలు అంటారు వీటిలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది తల్లికి బిడ్డకు కూడా మంచిది బిడ్డ కోరినప్పుడల్లా తల్లి పాలు పట్టించాలి (ఆరు నెలల వరకు) కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలి ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలి ఆగస్టు 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయి ఇందులో భాగంగ. (కోసిగి 12 వ సెంటర్లో )తల్లిపాల వారోత్సవాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో .అంగన్వాడీ టీచర్స్ +.నాగలక్ష్మి .ా శైలజ .దీవెంకటమ్మ .ఖ నాగవేణి. జు లత. ఆశ వర్కర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# CBI విచారణ చేయించాలి

**వై సీతారామిరెడ్డి. పి. మురళి మోహన్ రెడ్డి..**

**(DSC)లో జరిగిన అక్రమాలపై (సీబీఐ) చేత విచారణ చేయించాలని**

**మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి డిమాండ్**






**కోసిగి టుడే (పల్లె సాక్షి) ఆగస్టు 06 :** గురువారం మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్ లో కోసిగి మండల ఇన్ చార్జ్ మురళీ మోహన్ రెడ్డి .ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన పెద్దాయన వై. సీతారామిరెడ్డి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. డీఎస్సీలో చాలా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. మంత్రి నారా లోకేశ్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం

**పెద్దకబూరులో సిపిఐ డిమాండ్**

**పెద్దకడబూరు ఆగస్టు 06 (పల్లెసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం సిపిఐ ఆఫీసు నుండి బయలుదేరి అంబేద్కర్ సర్కిల్ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్,సిపిఐ మండల కార్యదర్శి వీరేష్,ఎ.ఐ.కే.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్ మాట్లాడుతూ పెద్ద కడుబూర్ మండల పరిధిలో ఉన్నటువంటి సమస్యలపై పెద్దకడబూరు మండల పరిధిలో ఉన్న సమస్యలను ప్రజలకు తెలియజేస్తూ ఆర్డీఎస్ కుడి కాలువ పనులు పూర్తి చేయాలని పెద్దకడబూరు నుండి బెచ్చిగేరి బైపాస్ వరకు రోడ్లు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని, అలాగే కల్లుకుంట బైపాస్ రోడ్డు సిసి రోడ్ వేయాలని, డ్రైనేజీలు, వీధిలైట్లు, సమస్యలు పరిష్కరించాలని అలాగే ఎస్సీ కాలనీ లో అంబేద్కర్ సర్కిల్ నందు గుంతల బడిన రోడ్డును సీసీ రోడ్డు వేయాలని ఆడబిడ్డ నిధి కింద 1500 రూపాయలు ఇవ్వాలని,నిరుద్యోగ





భృతి కింద 3000 రూపాయలు ఇవ్వాలని, బ్యాంకులో తీసుకున్నారా అప్పులు రెండు లక్షల వరకు మాఫీ చేయాలని 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ అందాలని, పాదయాత్ర ద్వారా ప్రతి ఏరియా తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తూ ఎలక్షన్లో ఇచ్చిన హామీలను వెంటనే కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సిపిఐ పార్టీగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శులు కుమ్మరి చంద్ర, తిక్కన్న, నాగరాజు, అంజి, రాజు,రమేష్, తిక్కోడు, కడబూరి, దస్తగిరి, ఆంజనేయ, బొడ్డన్న, తదితరులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com